GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 25 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | బుధవారం 25-09-2024 | పేజీలు : 3

పారాలింపిక్ పతక విజేత దీప్తికి

-రూ.కోటీ.. చెక్ అందజేసిన సీఎం !

టి మీడియా,సెప్టెంబర్ 24,హైదరాబాద్ బ్యూరో :పారాలింపిక్స్‌లో 400 మీటర్ల రేస్ లో కాంస్య పతకం సాధించిన దీప్తి జీవన్‌జీకి రూ.కోటి నగదు ప్రోత్సాహకం, ఆమె కోచ్ నాగపురి రమేష్‌కు రూ.10 లక్షలు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ అందజేసింది. చెక్కులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అందజేశారు.పారాలింపిక్స్‌లో 400 మీటర్ల రేసులో కాంస్య పతకం సాధించిన దీప్తి జీవన్‌జీకి రూ.కోటి నగదు బహుమతి, వరంగల్ లో 500 గజాల స్థలం, ఆమె కోచ్ కు రూ.10లక్షలు అందజేసేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈరోజు దీప్తి జీవన్‌జీ, కోచ్‌లకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి కీర్తి తెచ్చే క్రీడాకారులకు గతంలో లేనటువంటి ప్రోత్సాహకాలు అందజేస్తాం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.కాగా, క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కె.శివసేనారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాట్ చైర్మన్ శివసేనారెడ్డి, క్రీడాశాఖ అధికారులు పాల్గొన్నారు.

తగ్గని ఫిరాయింపుల వేడి

అటో, ఇటో తెలియని పరిస్థితుల్లో గోడదూకిన ఎమ్మెల్యేలు

టీ మీడియా, సెప్టెంబర్ 24, హైదరాబాద్ బ్యూరో :
ఎన్నికల సమయం వచ్చిందంటే చాలు.. నేతల గోడ దూకుళ్ళు సర్వసాధారణం.. ఈ తంతు ఎన్నికలు పూర్తై, ఫలితాలు వచ్చిన తర్వాత కూడా అడపా దడపా జరుగుతూనే ఉంటాయి. ప్రస్తుత రోజుల్లో అయితే.. ఈ వ్యవహారాన్ని జనాలు సైతం చాలా లైట్‌గా తీసుకుంటున్నారు. కానీ గోడదూకిన ఎమ్మెల్యేలు%ా% అటో, ఇటో తెలియని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడటం ఏదైతే ఉందో%ా% అదేఇప్పుడు తెలంగాణ రాజకీయాల్ని నిప్పుల కుంపటిలా ఉడికిస్తోంది. కండువా మార్చి, ప్రభుత్వంలో కీలక పదవి దక్కించుకున్న ఆ జంపింగ్ ఎమ్మెల్యేకి.. తాను ఏ పక్షాన ఉన్నానో కూడా చెప్పుకునే పొజిషన్ లేకుండా పోయిందట. ఇంతకీ ఆ ఎమ్మెల్యే ఎవరు? ఏమా కథ తెలంగాణలో మరోసారి ఫిరాయింపుల రాజకీయం రచ్చరేపుతోంది. ఇటీవల జరిగిన సీఎల్పీ భేటీలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ప్రత్యక్షమవడంతో.. ఈ వ్యవహారం మరోసారి టాప్‌న్యూస్‌లో నిలిచింది. కొద్ది రోజుల క్రితం ఫిరాయింపుల వ్యవహారంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపుడి గాంధీ ల మధ్య రచ్చ రాజకీయ వర్గాలలో తీవ్ర దుమారం లేపింది. బీఆర్ఎస్ లో గెలిచి కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, అరికెపుడి గాంధీ, ప్రకాష్ గౌడ్ లతోపాటు మొత్తం పది మంది ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, వివేకానంద లు హై కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని అసెంబ్లీ స్పీకర్‌ను కలసి వినతి పత్రం ఇచ్చినా ఆయన పట్టించుకోట్లేదని హై కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ నేతల ఫిర్యాదును విచారించిన కోర్టు నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకోవాలని అసెంబ్లీ కార్యాలయానికి సూచించింది. ఈ వ్యవహారంలో అరికెపుడు గాంధీ స్పందిస్తూ నేను కాంగ్రెస్ కండువా కప్పుకోలేదు, బీఆర్ఎస్‌లోనే ఉన్నానని స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే పాడి కౌశిక్ రెడ్డి అరికెపుడి గాంధీ ఇంటికి వెళ్లి బీఆర్ఎస్ కండువా కప్పుతానని చెప్పడంతో, దమ్ముంటే మా ఇంటికి రావాలి.. లేదంటే నేను కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్తానని సవాల్ విసిరారు. అంతేక్కా ఏకంగా కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్లి మరీ అనుచరులతో ఇంటి మీద హంగామా చేశాడు.అయితే బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు వ్యాఖ్యలపై అరికెపుడిగాంధీ స్పందించనప్పటికి మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ సీఎల్పీ సమావేశం జరిగిన మాదాపూర్ ప్రాంతం శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో ఉంది. కాబట్టి సీఎం రేవంత్ రెడ్డిని మార్యద పూర్వకంగా కలిశాడు. దానికి ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నారని శ్రీధర్ బాబు మండిపడ్డారు. ఇదంతా ఒకెత్తైతే మాదాపూర్ లో జరిగిన సీఎల్పీ మీటింగ్ కి అరికెపుడు గాంధీ హాజరయ్యారు. ఇక్కడే అసలు ట్విస్ట్ నెలకొంది. గాంధీ కాంగ్రెస్ పార్టీలో చేరనప్పుడు సీఎల్పీ సమావేశానికి ఎలా వెళతారనేది ప్రతిపక్షాల ఆరోపణ. హరీష్ రావు కూడా ఇప్పటికే కౌంటర్ స్టార్ట్ చేశారు.వివాదం నుంచి బయటపడేందుకు, తాను బీఆర్ఎస్ ఎమ్మెల్యేనని చెప్పుకొన్న అరెకపూడి గాంధీ.. ఇప్పుడు సీఎల్పీ భేటీలో పాల్గొనడం మరోసారి రాజకీయంగా చర్చనీయాంశమైంది. కాంగ్రెస్‌లో చేరినట్టు గతంలో ఎక్స్‌లో పోస్టు చేసిందీ ఆయనే.. పబ్లిగ్గా ప్రకటించిందీ ఆయనే%ా% ఆ తర్వాత పీఏసీ చైర్మన్ పదవి విషయంలో వివాదం చెలరేగడంతో తాను కాంగ్రెస్‌లో చేరలేదన్నదీ ఆయనే%ా% ఇప్పుడు కాంగ్రెస్ శాసనసభాపక్ష భేటీకి హాజరైందీ ఆయనే.. కానీ, ఇప్పటికీ ఆయన అటో, ఇటో అన్నది మాత్రం ఎవ్వరికీ అర్థం కావడం లేదు. తానెటువైపనే విషయాన్ని గాంధీ కూడా గట్టిగా చెప్పలేని పరిస్థితి.మరి ప్రతిపక్షాల విమర్శలకు పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, మంత్రులు ఏవిధంగా సమాధానం చెప్తారో చూడాలి.

రాజ్యసభ సభ్యత్వానికి ఆర్.కృష్ణయ్య రాజీనామా

టి మీడియా,సెప్టెంబర్ 24,అమరావతి:
వైసిపికి ఆ పార్టీ రాజ్యసభ సభ్యత్వాలకుమోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్ రావు, రాజీనామాలు చేసిన సంగతి పాఠకులకు తెలిసిందే, వీరు టిడిపి తీర్థం పుచ్చుకోనున్నట్లు వార్తలు వస్తున్నాయి, ఈ నేపథ్యంలోనే తెలంగాణకు చెందిన బిసీ సంఘం నేత ఆర్ కృష్ణయ్య రాజ్యసభ సభ్యత్వానికి ఈరోజు రాజీనామా చేశారు. రాజ్యసభ ఛైర్మన్ కు తన రాజీనామా పత్రాన్ని సమర్పించారు. రాజీనామాను రాజ్య సభ ఛైర్మన్ మంగళ వారం ఆమోదించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒక రాజ్యసభ సీటు ఖాళీ అయినట్టుగా రాజ్యసభ సెక్రటేరియట్ బులెటిన్ ను విడుదల చేసింది. వైఎస్ఆర్సీపీని వీడి బీజేపీలో చేరుతారని ప్రచారం సాగుతోంది. ఈ తరుణంలో ఆయన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేయడం ఈ ప్రచారానికి బలాన్ని ఇచ్చినట్టైంది.

ఏపీలో నామినేటెడ్ పదవుల జాతర

సీట్లు త్యాగం చేసిన వారికి బంపర్ ఆఫర్..

టీ మీడియా, సెప్టెంబర్ 24, అమరావతి:
కూటమి ప్రభుత్వంలో నామినేటెడ్ పదవుల జాతరకు తెరలేచింది. వంద రోజుల పాలన పూర్తిచేసుకున్న వేళ 20 కార్పొరేషన్లతో పాటు మొత్తం 99నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. గత ఎన్నికల్లో టిక్కెట్లు ఇవ్వలేనివారికి పొత్తుల్లో టిక్కెట్లు త్యాగం చేసిన వారికి ప్రాధాన్యం దక్కింది. అలాగే కూటమి గెలుపు కోసం క్షేత్ర స్థాయిలో కష్టపడిన వారికి పదవులు కట్టబెట్టారు. కీలకమైన పోస్టుల భర్తీలో పీటముడి వీడకపోవడంతో ఇన్ని రోజులు వాయిదా వేస్తూ వచ్చారు. పలు దఫాలుగా సమావేశమైన కూటమి నేతలు చర్చించుకొని ఏకాభిప్రాయానికి వచ్చారు. ఈ 20 కార్పొరేషన్లలో టీడీపీకి 16, జనసేనకు 3, బీజేపీకి 1కి ఇచ్చారు.. మొత్తం 99 మందితో జాబితాను ప్రకటించింది. ఈ జాబితాలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ప్రభుత్వం చోటు కల్పించింది.

20 కార్పొరేషన్లకు చైర్మన్లు, సభ్యుల ప్రకటన

ఆర్టీసీ చైర్మన్‌గా కొనకళ్ల నారాయణ, ఆర్టీసీ వైస్ చైర్మన్‌గా మునిరత్నంకి ఛాన్స్ ఇచ్చారు. ఏపీఐఐసీ చైర్మన్‌గా మంతెన రామరాజు, 20సూత్రాల అమలు కమిటీ చైర్మన్‌గా బీజేపీ నేత లంకా దినకర్, శాప్ చైర్మన్‌గా రవినాయుడు, వక్ఫ్ బోర్డ్ చైర్మన్‌గా అబ్దుల్ అజీజ్, హౌసింగ్ బోర్డ్ చైర్మన్‌గా బత్తుల తాత్య బాబు, ట్రైకార్ చైర్మన్‌గా శ్రీనివాసులు, మారిటైమ్ బోర్డ్ చైర్మన్‌గా దామచర్ల సత్య పేర్లు ప్రకటించారు. అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రా డెవలప్‌మెంట్ చైర్మన్‌గా పీలా గోవింద్, లెదర్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా పిల్లి మాణిక్యరావు, స్టేట్ కన్జ్యూమర్ ప్రొటెక్షన్స్ కౌన్సిల్ చైర్మన్‌గా పీతల సుజాత, %మీవీజు%డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా శివశంకర్ (జనసేన), సివిల్ సప్లైస్ కార్పొరేషన్ చైర్మన్‌గా సీతారామ సుధీర్ (జనసేన), ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్‌గా వజ్జా బాబూరావు, ఏపీ టిడ్కో చైర్మన్‌గా అజయ్ కుమార్ (జనసేన), సీడ్ ఏపీ కార్పొరేషన్ చైర్మన్‌గా దీపక్ రెడ్డి, మార్క్‌ఫెడ్ చైర్మన్‌గా కర్రోతు బంగార్రాజు, సీడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా మన్నె సుబ్బారెడ్డి, పద్మశాలి వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా నందం అబదయ్య, టూరిజం డెవల్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా నూకసాని బాలాజీను ప్రకటించారు.

సీట్లు త్యాగం చేసిన వారికి ప్రాధాన్యత

నెల్లూరు మాజీ మేయర్ అబ్దుల్ అజీజ్ ఇప్పుడు వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అయ్యారు.. ఎలక్షన్ ముందు నెల్లూరు రూరల్ టీడీపీ టికెట్ ఆశించారు. కానీ కోటంరెడ్డి కారణంగా ఆ సీటు దక్కలేదు. అయినప్పటికీ పార్టీ కోసం పనిచేసిన అజీజ్‌కు వక్ఫ్ బోర్డు చైర్మన్ ఇచ్చారు.

9న సింగరేణి కార్మికులకు లాభాల బోనస్ చెల్లింపు



టి మీడియా ,సెప్టెంబర్ 24,హైదరాబాద్ బ్యూరో :రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కార్మికులకు ఇటీవల ప్రకటించిన 33 శాతం లాభాల వాటా బోనస్ ను వచ్చే నెల 9వ తేదీన చెల్లించేందుకు యాజమాన్యం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. అమెరికా నుంచి వీసీ ద్వారా సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ మంగళవారం ఉదయం సంస్థ డైరెక్టర్లు, అన్ని ఏరియాల జీఎంలు, కార్పొరేట్ జీఎంలతో నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు.ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రివర్గ సభ్యులు, సింగరేణి సంస్థ 2023- 24 ఆర్థిక సంవత్సరంలో సాధించిన నికర లాభాలలో 33 శాతాన్ని అనగా 796 కోట్ల రూపాయలను లాభాల వాటా బోనస్ గా ప్రకటించారు. సింగరేణి చరిత్ర లో ఇది అత్యధికం కావడం విశేషం. సంస్థలో పనిచేస్తున్న సుమారు 42 వేల మంది అధికారులు, కార్మికులకు ఈ లాభాల వాటాను పంపిణీ చేయనున్నారు. గత ఆర్థిక సంవత్సరంలో తాము పనిచేసిన పని దినాల సంఖ్య ను పరిగణనలోకి తీసుకొని లాభాల వాటా బోనస్ చెల్లిస్తారు. సగటున ఒక్కొక్కరు సుమారు లక్షా తొంభై వేల రూపాయల చొప్పున లాభాల వాటా బోనస్ ను పొందే అవకాశం ఉంది.

తొలిసారిగా కాంట్రాక్టు ఉద్యోగులకు కూడా

సింగరేణి లో పని చేస్తున్న దాదాపు 25 వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులకు లాభాల వాటా బోనస్ చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో అందుకు అనుగుణంగా విధి విధానాలను రూపొందించాలని సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశించారు. ముఖ్యంగా ఆర్థిక సంవత్సరంలో వివిధ కాంట్రాక్టర్ల వద్ద పనిచేసిన వారి వివరాలు, వారి సమాచారాన్ని పూర్తిగా సేకరించాలని, ఎటువంటి లోటుపాట్లు లేకుండా పండుగకు ముందే వారికి కూడా బోనస్ చెల్లింపు

మిగతా 3లో..

డెప్యూటీ సీఎంగా ఉదయనిధి..

-హింట్స్ ఇచ్చిన సీఎం ఎంకే స్టాలిన్..!

టి మీడియా,సెప్టెంబర్ 24,చెన్నై :తమిళనాడు స్పోర్ట్స్ మినిస్టర్ ఉదయనిధి స్టాలిన్‌కు ప్రమోషన్ లభించబోతున్నది. త్వరలోనే డెప్యూటీ సీఎంగా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ విషయాన్ని సీఎం ఎంకే స్టాలిన్ మంగళవారం హింట్స్ ఇచ్చారు. దీంతో పాటు మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణపై సైతం కీలక వ్యాఖ్యలు చేశారు. కేబినెట్ పునర్వ్యవస్థీకరణ, ఉదయనిధికి డిప్యూటీ సీఎం పదవిపై విలేకరుల అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు. నిరాశ పడాల్సిన అవసరం లేదని.. మార్పు ఉంటుందన్నారు. ఈశాన్య రుతుపవనాలను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని.. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శితో చర్చించినట్లు తెలిపారు. ఉన్నతాధికారులతోనూ చర్చలు జరుపుతారన్నారు. అమెరికా పర్యటనలో వచ్చిన పెట్టుబడులపై శ్వేతపత్రం విడుదల చేయాలని ప్రతిపక్షాలు చేస్తున్న డిమాండ్‌పై స్పందిస్తూ.. పరిశ్రమల మంత్రి టీఆర్‌బీ రాజా ప్రకటన విడుదల చేశారని గుర్తు చేశారు.అదొక శ్వేతపత్రమేనన్నారు. స్టాలిన్ అమెరికా పర్యటన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం 18 కంపెనీలతో రూ.7,616 కోట్ల విలువైన ఒప్పందాలు కుదుర్చుకుందన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించేందుకు అమెరికా పర్యటనకు వెళ్లిన స్టాలిన్ రెండుసార్లు క్యాబినెట్ పునర్వ్యవస్థీకరణపై స్పందించారు. ప్రభుత్వంలో ఉదయనిధి స్టాలిన్‌కు పెద్దపీట వేస్తారని పార్టీలో జోరుగా చర్చ సాగుతున్నది. ఇటీవల ఉదయనిధికి డిప్యూటీ సీఎం పదవి ఇచ్చే విషయంలో స్టాలిన్ నిర్ణయం తీసుకుంటారని ఇటీవల మంత్రి అన్బరసన్ తెలిపారు. తాజాగా సీఎం స్టాలిన్ వ్యాఖ్యలతో ఉదయనిధికి డిప్యూటీ సీఎం పదవి కట్టబెట్టడం ఖాయమని తెలుస్తున్నది. ప్రస్తుతం ఉదయనిధి యువజన సంక్షేమం, క్రీడల మంత్రిగా కొనసాగుతున్నారు. డీఎంకేలో యూత్ విభాగానికి కార్యదర్శిగా కొనసాగుతున్నారు. అయితే, డెప్యూటీ సీఎం పదవిపై ఉధయనిధి గతవారం ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టబోతున్నట్లుగా వచ్చిన వార్తలను కొట్టిపడేశాడు. పూర్తిగా సీఎం నిర్ణయమని తెలిపారు.

ప్రేమ పేరుతో మోసం..

-యూట్యూబర్ హర్షసాయిపై కేసు

టి మీడియా,సెప్టెంబర్ 24,రంగారెడ్డి :ప్రముఖ యూట్యూబర్ హర్షసాయిపై కేసు నమోదైంది. ప్రేమ పేరుతో మోసం చేశాడంటూ ఓ యువతి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు రంగారెడ్డి జిల్లా నార్సింగి పోలీసులు కేసు నమోదు చేశారు. బాధితురాలు న్యాయవాదితో కలిసి నార్సింగి పీఎస్‌కు వచ్చి ఫిర్యాదు చేసింది. ఇప్పటికే హర్షసాయి బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్నాడనే ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఇప్పుడు అతడిపై యువతి ఫిర్యాదు చేయడంతో మరోసారి వార్తల్లోకి ఎక్కాడు.అయితే, తాజాగా హర్షసాయి మెగా అనే సినిమాతో వెండితెరపైకి అడుగు పెడుతున్నాడు. హర్షసాయి స్వయం దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాకు బాలచంద్ర సహనిర్మాత. కాగా, బాధితురాలికి సొంత ప్రొడక్షన్ హౌస్ ఉంది. హర్ష సాయితో కలిసి మెగా సినిమా నిర్మించింది బాధితురాలు. ఇప్పుడ ఆమే అతడిపై ఫిర్యాదు చేసింది.

ఓటుకు నోటు కేసులో కీలక పరిణామం..

-అక్టోబర్ 16న విచారణకు రావాలని సీఎం కు కోర్టు ఆదేశం

టి మీడియా,సెప్టెంబర్ 24,హైదరాబాద్ బ్యూరో :ఓటుకు నోటు కేసులో కీలక పరిణామం చోటు చేసుకున్నది. ఈడీకి సంబంధించిన కేసులో వచ్చే నెల 16న విచారణకు రావాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిని నాంపల్లి కోర్టు ఆదేశించింది. నాంపల్లి మెట్రోపాలిటన్ సెషన్స్ కోర్టులో మంగళవారం కేసు విచారణ జరిగింది. విచారణకు నిందితుడు జెరుసలేం మత్తయ్య హాజరుకాగా.. రేవంత్‌రెడ్డి, ఉదయ్ సింహా, కృష్ణకీర్తన్, సంద్ర వెంకట వీరయ్య, సెబాస్టియన్ గైర్హాజరయ్యారు. అయితే, నిందితులు ఎందుకు విచారణకు రావడం లేదంటూ సెషన్స్ కోర్టు అసహనం వ్యక్తం చేసింది.విచారణకు మినహాయింపు ఇవ్వాలని కోరుతూ నిందితులు దాఖలు చేసిన పిటిషన్లను కోర్టు అనుమతించింది. అయితే, అక్టోబర్ 16న విచారణకు రావాలంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మిగతా నిందితులకు కోర్టు ఆదేశాలు జారీ చేసింది. 2015లో ఎమ్మెల్సీ ఎన్నికల్లో నామినేటెడ్ ఎమ్మెల్యే స్టీఫెన్ సన్‌ను టీడీపీకి మద్దతుగా ఓటు వేయాలని డబ్బులను ఇస్తుండగా రేవంత్‌రెడ్డిని ఏసీబీ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న విషయం తెలిసిందే. ఈ కేసు అప్పట్లో తెలుగు రాష్ట్రాలతో పాటు యావత్ దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. ఓటుకు నోటు వ్యవహారంపై ఏసీబీ విచారణ జరుపుతున్నది. తాజాగా ఈ కేసులో సీఎం రేవంత్‌తో పాటు నిందితులను విచారణకు హాజరుకావాలని కోర్టు ఆదేశించడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

మార్కెట్ యార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందాం

● ఎమ్మెల్యే మేఘారెడ్డి

టీ మీడియా, సెప్టెంబర్ 24, వనపర్తి బ్యూరో :

పెబ్బేరు మార్కెట్ యార్డును అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందాం .ఇంతగా అభిమానం చూపే పెబ్బేరు మండల ప్రజలను గుండెల్లో పెట్టి చూసుకుంటా. పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి. తనపై ఇంత అభిమానం చూపి వనపర్తి ఎమ్మెల్యేగా గెలిపించిన నియోజకవర్గ ప్రజలందరికీ కాపలాదారుడుగా ఉండి పనిచేస్తానని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వ్యవసాయ మార్కెట్ యార్డ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై అధ్యక్ష ఉపాధ్యక్షులతో పాటు డైరెక్టర్లు అందరినీ సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పెబ్బేరు పట్టణానికి వచ్చిన ఎమ్మెల్యేకు మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజాప్రతినిధులు డప్పు వాయిద్యాల మధ్యన బాణాసంచా కాల్చుతూ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పెబ్బేరు మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు తాను ఎల్లవేళలా కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన మార్కెట్ యార్డ్ కమిటీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు డైరెక్టర్లు అందరూ మార్కెట్ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. కబ్జాకు గురైన పెబ్బేరు సంత స్థలానికి తాను కావలదారుడుగా ఉండి 30 ఎకరాల 22 కుంటలకు దగ్గరుండి కంపౌండ్ వాల్ ఏర్పాటు చేయిస్తారని ఆయన అన్నారు. రైతు రుణమాఫీ పై మాట్లాడి నైతిక హక్కు బీఆర్ఎస్ నాయకులకు లేదనన్న రు. గాంధీ జయంతి నుంచి రాష్ట్రంలోని ప్రజలందరికీ డిజిటల్ రేషన్ కార్డులు అందజేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ డిజిటల్ రేషన్ కార్డు తో పాటు ఆరోగ్యశ్రీ కార్డు సైతం ఉంటుందని ఆయన వివరించారు. గతంలో కాంగ్రెస్ అందించే తొమ్మిది రకాల రేషన్ సరుకులను అందించనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. కొంతమంది బీఆర్ఎస్ నాయకులు పాత పనులకు శంకుస్థాపనలు చేస్తున్నారని విమర్శిస్తున్నారని 2009లో ప్రారంభించిన కల్వకుర్తి ఎత్తిపోతులకు అక్కడక్కడ బొక్కలు పెట్టి తామే సాగు నీరందించామని ప్రగల్భాలు పలికే వీరు సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. ఇండ్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు అర్హతలైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు త్వరలోనే అందుతాయని ఎమ్మెల్యే తెలిపారు. పెబ్బేర్ పట్టణంలోని ప్రతి వార్డును అన్ని విధాల బాగు చేస్తామని అభివృద్ధి చేసేందుకు తను వెల్లవెల్ల కృషి చేస్తానని పెబ్బేరు ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఎల్లవేళలా ఆదరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

క్రషర్ క్వారీలను సందర్శించిన మైనింగ్ అధికారులు

టీ మీడియా, సెప్టెంబర్ 14, పటాన్ చేరు :

మండలం పెద్ద కంజర్ల గ్రామ పరిధిలో సర్వే నంబర్ 121 లో అనుమతులను పొంది రైతుల సంబంధించిన పట్టా భూమి సర్వే నంబర్ 108, 109, 110, 111,112లలో కంకర క్రషర్ యజమాని లావణ్య ప్రసాద్ రావు అక్రమ మైనింగ్ పనులు కొనసాగిస్తున్నరని, స్టోన్ క్రషర్ల కోసం బండ రాళ్లను తీసే క్వారీలో భారీ పేలుళ్ల భూకంపాన్ని తలపిస్తున్నాయని పేలుళ్ల దాటికి తట్టుకోలేక చిన్న పిల్లలే కాదు పెద్దలు సైతం బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నరని క్రషర్ దుమ్ముతో పంట దిగుబడి . బోర్లలో నీటి వనరులు దెబ్బతింటున్నాయని అంతేకాకుండా స్టోన్ క్రషర్ లలో నిర్వహించే బోర్ బ్లాస్టింగ్ పొల్యూషన్ మూలంగా ఏర్పడే దుర్గంధాన్ని భరించలేక పోతున్నామని, పిండిలా కురుస్తున్న దుమ్ముతో ఇంట్లో సైతం మాస్కు ధరించాల్సి వస్తుందని గాలి కలుషితంగా మారడం వల్ల అనారోగ్యాలకు గురికావాల్సి వస్తుందని, స్థానిక రైతులు అడ్డుకుంటుంటే క్వారీ క్రషరూ యజమానులతో కుమ్మక్కై పోలీసులతో బెదిరింపులతో గ్రామస్తులను భయభ్రాంతులకు గురి అవ్వుతున్న క్రమంలో కంకర క్రషర్ల బ్లాస్టింగ్ల వల్ల జరిగే నష్టాన్ని పలుమార్లు స్థానిక తాసిల్దార్, మరియు సంబంధిత అధికారులైన మైనింగ్, ఆర్డీవో, కాలుష్య మండలి, జిల్లా కలెక్టర్ కి పలుమార్లు వినతి పత్రం అందించారు. గ్రామస్తుల నివేదికను పరిశీలించిన మైనింగ్ అధికారులు స్పందించి మంగళవారం రోజు పెద్ద కంజర్ల గ్రామ శివారు కంకర్ క్రషర్ల బ్లాస్టింగ్ల వల్ల జరిగే నష్టాలను గురించి గ్రామ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కంకర క్రషర్ యజమాని లావణ్య ప్రసాద్ రావు సర్వే నంబర్121 లో అనుమతి పొంది పట్టా పొలాలలో కంకర క్రషర్లు నడిపించడం పట్ల మైనింగ్ అధికారి రఘుబాబు మండిపడ్డారు. కంకర్ క్రషర్ల క్వారీ యజమాని ఇకపై బ్లాస్టింగ్లు కొనసాగిస్తే వెంటనే మైనింగ్ విభాగానికి సమాచారం అందించాలని వారిపై తగిన చర్యలకై స్థానిక తాసిల్దార్, పోలీసులకు ఆదేశాలు జారీ చేస్తామని మైనింగ్ అధికారీ రఘుబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో బాధిత రైతులు కావాలి రాజు, రమణ, బత్తుల మహేష్, బత్తుల అశోక్ ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

టీ మీడియా, సెప్టెంబర్ 24, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా శ్రీరంగపురం మండలం నాగరాల గ్రామం మొదటి సెంటర్ కు చెందిన గంధం పులేందర్ కుటుంబాన్ని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మంగళవారం పరామర్శించారు. సోమవారం పులేందర్ కుటుంబం రోడ్డు ప్రమాదానికి గురై ఇద్దరు మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే వారి కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబం అధైర్య పడకూడదని కుటుంబానికి తను ఎల్లవేళలా అండదండగా ఉంటానని ఎమ్మెల్యే వారికి భరోసా కల్పించారు. చిన్నారుల విద్యాభ్యాసం ఇందిరమ్మ ఇల్లు కుటుంబానికి కావాల్సిన అందే సదుపాయాలను ఏర్పాటు చేయిస్తామని ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాధిత కుటుంబానికి తక్షణ సహాయంగా 20వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ రంగపురం, పెబ్బేరు మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు లేని పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలి..

టీ మీడియా, సెప్టెంబర్ 24, గోదావరిఖని :

రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో అనుమతులు లేని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని రామగుండం మండల విద్యాధికారికి మంగళవారం వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం అన్నారు. ఈ సందర్భంగా రేణుకుంట్ల ప్రీతం మాట్లాడుతూ... రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కొన్ని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు అనుమతులు లేకున్నా, రంగు రంగుల కరపత్రాలతో, హంగు ఆర్భాటాలతో, ఆకర్షించే విధంగా, లేనివి ఉన్నట్టుగా చూపిస్తూ, మా పాఠశాలలో చేరితే ఫీజులో రాయితీ కల్పిస్తామని, మాయ మాటలు చెప్పి, చేరిన తర్వాత మొత్తం ఫీజు కట్టాలంటూ విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తూ, మోసం చేస్తున్నారని ఆయన అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పాఠశాలలకు ప్రభుత్వం నుండి అనుమతులు ఉన్నాయా, లేవా, అని తెలుసుకొని చేర్పించాలని అన్నారు. ధనార్జనే ధ్యేయంగా పెట్టుకొని అనుమతులు లేకున్నా ఇష్టానుసారంగా నడుపుతున్న, ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులతో వారి తల్లిదండ్రులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు గొడిసెల ప్రణీత్, గాజుల వినయ్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలపై అవగాహన కల్పించిన విఎన్ఆర్ యూత్

టీ మీడియా, సెప్టెంబర్ 24, గోదావరిఖని :

రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం గోదావరిఖని లోని వివిధ ప్రాంతాల్లో ఉన్న గ్రాడ్యుయేట్స్ ని కలుస్తూ వారికి ఓటర్ ఎన్రోల్మెంట్, ఎలక్షన్ పై అవగాహన కల్పించిన వీఎన్ఆర్లు రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి.నరేందర్ రెడ్డి పోటీ చేస్తున్న క్రమంలో వారికి మద్దతుగా విఎన్ఆర్ యూత్ అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించడం జరిగింది. అనేక దశాబ్దాలుగా విద్యా వ్యవస్థలో ఉంటూ వేలాదిమంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దడమే కాక ఉమ్మడి కరీంనగర్ జిల్లా విద్యా వ్యవస్థకు తలమానికంగా ఉంటూ తెలంగాణ రాష్ట్రంలో మన జిల్లాకు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చిన నరేందర్ రెడ్డి భవిష్యత్తులో ఎమ్మెల్సీగా గెలిస్తే గ్రాడ్యుయేట్ల సమస్యలతో పాటు శాసనమండలిలో అనేక సమస్యల పరిష్కారానికి వారు గొంతుకు అవుతారని కావున విద్యావంతులైన గ్రాడ్యుయేట్లు మేధావులు అందరూ నరేందర్ రెడ్డి కి ఓటు వేసి గెలిపించాలని విఎన్ఆర్ యూత్ సభ్యులు కోరడం జరిగింది.

బీజేపీ సభ్యత్వ కార్యక్రమం

● పాల్గొన్నవారణాసి కల్పన

టీ మీడియా, సెప్టెంబర్ 24, వనపర్తి బ్యూరో :

వనపర్తి పట్టణంలోని 28వ వార్డు వెంగ్రావు నగర్ లో బీజేపీ సభ్యత్వ కార్యక్రమాన్ని చేపట్టిన మాజీ మహిళా మోర్చా అధ్యక్షురాలు వారణాసి కల్పన ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటింటికి వెళ్లి సభ్యత్వాన్ని చేయించడం జరుగుతుందని మోడీ పరిపాలన సంక్షేమ పథకాలను నచ్చి చాలామంది బిజెపిపై మొగ్గు చూపుతున్నారని వికాసిత్ భారత్ దిశగా భారతదేశం పురోగమించాలంటే ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించాలనే లక్ష్యంతో సభ్యత్వ నమోదును చేపట్టటం జరుగుతుందని సభ్యత్వాన్ని తీసుకుంటే సంక్షేమ పథకాలకు సంబంధించిన పూర్తి వివరాలు సెల్ఫోన్లో వస్తాయని వాటి ద్వారా వాళ్లు పథకాలను సద్వినియోగం చేసుకుంటారని ఆమె వివరించారు. ప్రతి ఒక్కరు కూడా సభ్యత్వాన్ని చేసుకుని మోడీకి మద్దతు తెలిపాలని ఆమె కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పల్లవి , శ్వేత, జ్యోతి , అలివేలు తదితరులు పాల్గొన్నారు.

వందే భారత్ రైలుకు అపురూప స్పందన

టీ మీడియా, సెప్టెంబర్ 24, పెద్దపల్లి :

పెద్దపల్లి జిల్లా రామగుండం రైల్వే స్టేషన్ నుంచి సికింద్రాబాద్ కు ఇటీవల ప్రారంభించిన వందే భారత్ రైలుకు విశేష స్పందన లభిస్తుంది. ఈనెల 16న వందేభారత్ రైలు ప్రారంభమైన విషయం అందరికీ తెలిసిన విషయమే. ప్రజలు అధిక సంఖ్యలో తరలి వస్తున్నారని, రైల్వే అధికారులు తెలిపారు. అయితే ప్రస్తుతం రామగుండం నుంచి సికింద్రాబాద్ కు రిజర్వేషన్ లో.. విత్ ఫుడ్, సి సి రూపాయలు 765, విత్ఔట్ ఫుడ్ 665, రూపాయలు, ఎగ్జిక్యూటివ్ ఈసి 1,420 టికెట్ ధర ఉందన్నారు. వందే భారత రైలుకు ప్రజలు అధిక సంఖ్యలో ప్రయాణించి, తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని రైల్వే అధికారులు తెలిపారు.

పలువురికి సింగిరెడ్డి వాసంతి నివాళులు

టీ మీడియా, సెప్టెంబర్ 24, వనపర్తి బ్యూరో :

శ్రీరంగపురం మండలం నాగరాల గ్రామానికి చెందిన గంధం స్వాతి ఆమె కూతురు ఆశ్విత సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించినారు. ఇట్టి విషయం తెలుసుకున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సతీమణి సింగిరెడ్డి వాసంతి కుటుంబ సభ్యులను కలసి పరమార్శించి భర్త గంధం. పులెందర్ ని ఓదార్చి ధైర్యంగా ఉండాలి అని అండగా ఉంటాం అని అన్నారు. అనంతరం నాగరాల గ్రామానికి చెందిన గణపురం. వెంకటయ్య రాత్రి మరణించిన విషయం తెలుసుకున్న సింగిరెడ్డి వాసంతి పార్థివ దేహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. వెంకటయ్య భార్య యాదమ్మను ఓదార్చి ధైర్యంగా ఉండాలి అని అండగా ఉంటాం అని అన్నారు. వాసంతి వెంట నందిమల్ల. అశోక్, మాజీ సర్పంచ్ సత్యం, నవీన్ గ్రామ బి.ఆర్.ఎస్ నాయకులు ఉన్నారు.

112 వరద బాధితులకు సామగ్రి పంపిణీ

టీ మీడియా, సెప్టెంబర్ 24, ఖమ్మం

గత నెలలో ఆ పేరు మున్నేరు నదీ ప్రవాహంతో నివాసగృహంలోనికి నీరు వచ్చిన సందర్భమున సదరు నివాసములను ఖాళీ చేయించినైనది. ఇండ్ల యందు గల ఆహార సామాగ్రి తడిసి ముద్దయి నిరుపయోగంగా మారింది వంట సామాన్లు నీటి ప్రవాహంలో కొట్టుకొని పోయాయి అలాంటి బాధితులను గుర్తించి ఖమ్మం జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు తమ వంతు సహాయంగా ఈ రోజున 24.09.2024 న ఖమ్మం రూరల్ మండలం నందుగల వాల్య తండా నందు 112 మంది బాధితులకు వంట సామాగ్రిని రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ వెలిగేటి చంద్రమోహన్ స్టేట్ ఎంసీ నెంబర్ సాధినేని జనార్దన్ రావు డిస్ట్రిక్ట్ కమిటీ మెంబర్ కేదాసు నరసయ్య గారి ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగినది. ఈ వంట సామాగ్రిని మేడ్చల్ మల్కాజిగిరి రెడ్ క్రాస్ వారి సౌజన్యంతో సమకూర్చడమైనది. ఈ పంపిణీ కార్యక్రమంలో మూలగుండ్ల శ్రీహరి పి సుధాకర్ గట్టు మోహన్రావు ఉప్పలయ్య సాయికుమార్ మరియు ఇతర కమిటీ సభ్యులు పాల్గొని విజయవంతం గావించినారు

కేటీఆర్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే

టీ మీడియా, సెప్టెంబర్ 24, గోదావరిఖని ప్రతినిధి:

రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటిచందర్ తన జన్మదినం సందర్భంగా హైదరాబాదులోని తెలంగాణ భవన్ లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కేటీఆర్ చందర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆశీస్సులు అందించారు.

సభ్యత్వ నమోదు కార్యక్రమం

టీ మీడియా, సెప్టెంబర్ 24, గోదావరిఖని ప్రతినిధి:

రామగుండం కార్పొరేషన్ పరిధి 43వ డివిజన్లో భాజపా ప్రముఖ్ క్యాతం వెంకటరమణ ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటికి తిరుగుతూ భారతీయ జనతా పార్టీ సభ్యత్వం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ బిజెపి కార్యకర్తలు పంచ నిష్ఠలకు కట్టుబడి ఉంటారని అన్నారు. జాతీయవాదం జాతీయ సమగ్రత, గాంధేయ సామ్యవాదం, ప్రజాస్వామ్యం, సర్వ ధర్మ సమ భావన, విలువలతో కూడిన రాజకీయాలు అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న భారత రాజ్యాంగం వాటికి శిరోధర్యం, సబ్కాసాత్, సబ్కా వికాస్, సబ్కవిశ్వాస్, సబ్ కా ప్రయాష్, భారతీయులందరినీ కలుపుకొని పోతూ, అందరి అభివృద్ధిని కాంక్షిస్తూ, అందరు విశ్వాసం, చూరగొంటూ, అందరం కలిసి కృషి చేయాలన్నదే బిజెపి విధానం అని తెలిపారు. తద్వారా సామరస్య పూర్వక శాంతియుత అభివృద్ధి చెందిన భారతీయ సమాజం కోసం బిజెపి అహర్నిశలు కృషి చేస్తుందని, అందుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరమని బస్తివాసులకు తెలిపారు. 119 వ పోలింగ్ బూత్ లో సభ్యత్వం చేయించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోడూరు రమేష్ సభ్యత్వ నమోదు డివిజన్ ఇంచార్జ్, నమోదు డివిజన్ ఇంచార్జ్ మడికొండ శ్రీనివాస్, మండల సభ్యత్వ ప్రతినిధి దాసరి సుమలత, ఉషాలు, రాజేష్, వినయ్, మధు, కమల్, హైమా, సుజాత, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యాడ్.పనులు నిలిపివేయాలని కోరుతూ వినతి

టీ మీడియా, సెప్టెంబర్ 24. గుమ్మడిదల :

మండలం నల్లవల్లి గ్రామ పరిధిలోని ప్యారా నగర్ లో ఏర్పాటు చేయనున్న గ్రేటర్ హైదరాబాద్ జిహెచ్ఎంసి డంపింగ్ యార్డును తక్షణమే నిలపివేయాలని కోరుతూ మంగళ వారం గుమ్మడిదల అఖిలపక్ష నాయకులు ఎంపీ రఘునందన్ రావుకి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అడవి ప్రాంతం పచ్చటి వాతావరణంతో కూడిన గుమ్మడిదల మండలంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం కారణంగా పూర్తిగా కలుషితంగా మారుతుందని అన్నారు. తద్వారా రైతులు నష్టపోవడమే కాక మండల ప్రజలు సైతం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటారని వాపోయారు. రైతులను మండల ప్రజలను దృష్టిలో ఉంచుకొని ఈ డంపింగ్ యార్డ్ ఇక్కడ ఏర్పాటు చేయకుండా తక్షణమే పనులను నిలిపివేయాలని ఎంపీ రఘునందన్ రావుని కోరారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి కాంగ్రెస్ నాయకులు కుమార్ గౌడ్ ,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు పలుకు గోవర్ధన్ రెడ్డి, ఎంపిటిసి ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు దోమడుగు శంకర్ శ్రీనివాస్, నాయకులు దేవేందర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రవీందర్ రెడ్డి రాఘవరెడ్డి అంజిరెడ్డి ఆకుల సత్యనారాయణ, మాధవ రెడ్డి చెన్నం శెట్టి సూర్యనారాయణ, రామ్ రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పొలం పిలుస్తుంది

టీ మీడియా, సెప్టెంబర్ 24, పెద్ద దోర్నాల :

పెద్దదోర్నాల లోనివ్యవసాయ శాఖ కార్యాలయంలో ఈరోజు ఇది రైతు ప్రభుత్వం – "పొలం పిలుస్తుంది "కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయం వద్ద పొలం పిలుస్తుంది వాల్ పోస్టులను తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ఏరువా. మల్లికార్జునెడ్డి. సీనియర్ నాయకులు బట్టు సుధాకర్ ఏవో. జవహర్ నాయక్ ఆధ్వర్యంలో పోస్టల్ ను ఆవిష్కరించారు..మండలంలోని గ్రామంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా పంటలను పరిశీలించారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడుతూ. ప్రతి ఎకరాకు రైతులు ఈ –క్రాప్ నమోదు చేయించుకోవాలని ఈ నెల చివరి వరకు టైం ఉన్నదని ప్రతి రైతు దాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు పిలుపునిచ్చారు. ప్రతి రైతు వ్యవసాయ శాఖ చేసే భూసార పరీక్షలు చేయించుకోవాలని, వ్యవసాయ శాఖ అందించే నాణమైన విత్తనాలను వాడాలని, వ్యవసాయ అధికారులు సూచించినటువంటి మందులను వాడాలని సూచించారు. ఈ ప్రభుత్వం పార్టీలకు అతీతంగా పారదర్శకతతో రైతులకు మేలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, తెలుగుదేశం నాయకులు, గ్రామ తెలుగుదేశం నాయకులు, రైతులు పాల్గొన్నారు.

అంబులెన్స్ లో మహిళ ప్రసవం

టీ మీడియా, సెప్టెంబర్ 24, వనపర్తి బ్యూరో :

గద్వాల జిల్లా ఉండవెల్లి మండలం ఇటిక్యాలపాడు గ్రామానికి చెందిన దేవికి పురిటినొప్పులు రావడంతో అంబులెన్స్ లో తీసుకు వెళ్తూ ఉంటే మధ్యలోనే స్టేజి దగ్గర అంబులెన్స్ లో పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ రాధా మోహన్, అంబులెన్స్ డ్రైవర్ శ్రీశైలం డెలివరీ చేశారు. తల్లి ,బిడ్డ సురక్షితంగా ఉండడంతో కుటుంబ సభ్యులు అనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సహకరించిన రాధా మోహన్, శ్రీశైలం కు అభినందనలు తెలిపారు.

ఇది ప్రజలు కోరుకున్న ప్రభుత్వం మంచి ప్రభుత్వం

టీ మీడియా, సెప్టెంబర్ 24, పెద్ద దోర్నాల:

పెద్ద దోర్నాల మండలంలోని చింతల అగ్రహారం గ్రామంలో. తెలుగుదేశం పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. ప్రజా శ్రేయస్సు కోరి పరిపాలన సాగిస్తున్న ఇది మంచి ప్రభుత్వంయర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జి .గూడూరి ఎరిక్షన్ బాబు . ఆదేశాల మేరకు దోర్నాల మండలంలోని యూనిట్ 41 లో గల చింతలఅగ్రహారం గ్రామంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తయిన సందర్భంగా తమను ఎన్నుకున్న ప్రజలకు జవాబుదారీగా చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరిస్తూ ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని టిడిపి నాయకులు రాష్ట్ర ప్రభుత్వం వంద రోజులలో చేపట్టిన కార్యక్రమాలను ప్రజల వద్దకు వెళ్లి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లస్టర్ 8 ఇంచార్జీ షేక్ మాబు యూనిట్ 41 ఇంచార్జీ ఈదర మల్లయ్య గ్రామ నాయకులు. చిట్కాల వెంకటేశ్వర రెడ్డి. చల్లా కాశిరావు. బత్తుల సత్యనారాయణ. నల్లబోతుల వెంకటేశ్వర్లు. నాలి వెంకటేశ్వర్లు బత్తుల వెంకటేశ్వర్లు నల్లబోతుల ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఖని' లో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం

టీ మీడియా, సెప్టెంబర్ 24, గోదావరిఖని ప్రతినిధి:

రామగుండం కమిషనరేట్ పరిధి, గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని విటల్ నగర్ లో వన్ టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం కమ్యూనిటీ కాంటాక్ట్కార్యక్రమం నిర్వహించారు. విస్తృతంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇంద్రసేనారెడ్డి కాలనీ వాసులతో మాట్లాడుతూ సైబర్ క్రైమ్ గురించి అవగాహన కల్పించారు. ఇతర రాష్ట్రాల నుండి వలస వచ్చి ఇక్కడ అద్దెకు ఉంటున్న వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. సోషల్ మీడియా విషయంలో యువకులు, మహిళలు యువతులుజాగ్రత్తగా ఉండాలని సూచించారు. మైనర్ పిల్లలకు డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి ఎట్టి పరిస్థితుల్లో వాహనం ఇవ్వరాదని అన్నారు. ఈ కాలనీలో సీసీ కెమెరాల ప్రాముఖ్యతను వివరించి, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలనికోరారు. సరియైన ధ్రువీకరణ పత్రాలు లేని 98 ద్విచక్ర వాహనాలను నాలుగు ఆటలను సీజ్ చేశారు. గుడుంబా 25 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేకమైన పనులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులు సభ్యత్వ నమోదు చేసుకోవాలి

టీ మీడియా, సెప్టెంబర్ 24, వనపర్తి బ్యూరో :

బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో రెండో వార్డ్ అలివేలమ్మ మాజీ కౌన్సిలర్ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నరేందర్, వనపర్తి బిజెపి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము, జిల్లా బిజెపి కార్యదర్శి గారి ప్రభాకర్, వనపర్తి ఆర్యవైశ్య యువజన అధ్యక్షుడు బచ్చు వెంకటేశ, బిజెపి జాయ్ పత్తా గోపి, నాయకులు పాల్గొనడం జరిగింది. కేంద్రం నుండి ప్రభుత్వ పథకాలు నేరుగా వస్తాయని నరేంద్ర మోడీ ఆర్యవైశ్యులకు పెద్ద ఎత్తున ఓ బి సి 10% రిజర్వేషన్ ఇవ్వడం జరిగింది. కాబట్టి ప్రతి ఒక్క ఆర్యవైశ్యులు సభ్యత్వ నమోదు చేసుకొని ఈ లింకు ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాలు వస్తాయని తెలపడం జరిగింది.

విజయవాడ దుర్గమ్మ లడ్డూ

-ప్రసాదం సరుకులు వెనక్కి

టి మీడియా,సెప్టెంబర్ 24,విజయవాడ : తిరుమల తిరుపతి లడ్డూ ప్రసాదం వ్యవహారం ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్నది. గత ప్రభుత్వ హయాంలో లడ్డూ ప్రసాదంలో వినియోగించే నెయ్యిలో జంతువుల కొవ్వు ఆనవాళ్లు ఉన్నాయని, ల్యాబ్ నివేదికల్లో స్పష్టమైందని సీఎం చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు సర్వత్రా చర్చనీయాంశంగా మారాయి. ఈ అంశంపై దేశవ్యాప్తంగా పలువురు రాజకీయ నేతలు, ఆధ్యాత్మికవేత్తలు సైతం ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ఆరోగ్యమంత్రిత్వశాఖ సైతం నాణ్యత పరీక్షల్లో విఫలమైన కంపెనీకి నోటీసులు జారీ చేసింది. తాజాగా విజయవాడ దుర్గమ్మ ఆలయంలో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఆలయానికి వచ్చే సరుకులు ఫుడ్ సేఫ్టీ అథారిటీ ఆఫ్ ఇండియా ప్రమాణాలకు అనుగుణంగా ఉండడం లేదని గుర్తించారు. ఈ క్రమంలోనే సోదాలు జరిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న 1110 కిలోల జీడిపప్పు, 700 కిలోల కిస్‌మిస్‌లు, లారీ లోడ్ శెనగపప్పుని అధికారులు వెనక్కి పంపారు. అమ్మవారి లడ్డూ ప్రసాదం తయారీలో ఎక్కువగా జీడిపప్పు, కిస్‌మిస్‌లను వినియోగిస్తుంటారు. లడ్డూ ప్రసాదం తయారీలో వాడే ఆవు నెయ్యి, బెల్లం, శెనగపప్పు శాంపిల్స్‌ను అధికారులు సేకరించి హైదరాబాద్‌కు పంపారు. ల్యాబ్ రిపోర్ట్స్ వచ్చేందుకు 14 రోజుల సమయం పడుతుందని అధికార వర్గాలు తెలిపాయి. ఈ క్రమంలో దుర్గగుడి స్టోర్స్ సహా అన్నదానం, ప్రసాదం తయారీ కౌంటర్లలో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బందిపై చర్యలకు సిద్ధమవుతున్నారు. ఓ వైపు తిరుమల లడ్డూ ప్రసాదం అంశంపై చర్చ కొనసాగుతుండగా.. తాజాగా విజయవాడలో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు చర్చనీయాంశంగా మారాయి.

దేవాలయాల అభివృద్ధికి పక్కా ప్రణాళికలు

-ప్రత్యేక కమిషనర్ శైలజ రామయ్యార్

టి మీడియా,సెప్టెంబర్ 24,మంథని : మంథని ప్రాంతంలో దేవాలయాల అభివృద్ధికి పక్కా ప్రణాళికలు సిద్ధం చేయాలని దేవాదాయ శాఖ ప్రత్యేక కమిషనర్ శైలజ రామయ్యార్ ఆదేశించారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా మంథనిలోని మహా లక్ష్మి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.గౌతమేశ్వర దేవాలయాన్ని పురావస్తు శాఖ అధికారులతో కలిసి సందర్శించారు. అనంతరం పురపాలక కార్యాలయంలో దేవాలయాలు పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాళేశ్వరం దేవాలయం, మంథని పరిసర ప్రాంతాల్లో ఉన్న దేవాలయాలను సందర్శించామన్నారు. కాళేశ్వరం-మంథని-రామగిరి సర్క్యూట్ ను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. కాళేశ్వరం దేవాలయం పరిసరాలలో అభివృద్ధి పనులు, భక్తులకు అవసరమైన వసతులు ఏ రకంగా కల్పించాలనే అంశం పై కాళేశ్వరంలో చర్చించామన్నారు.

వంద ఎకరాల్లో అంతర్జాతీయ లా కాలేజీ

సీఎం చంద్రబాబు

టీ మీడియా, సెప్టెంబర్ 24,అమరావతి:

అంతర్జాతీయ ప్రమాణాలతో అమరావతిలో అత్యుత్తమ లా కాలేజీని ఏర్పాటు చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు తెలిపారు. బెంగళూరులోని నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ, గోవాలోని ఇండియా ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ లీగల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ మాదిరి ప్రతిష్ఠాత్మక సంస్థల తరహాలో ఈ కాలేజీని నిర్మించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అమరావతిలో 100 ఎకరాల విస్తీర్ణంలో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్ ద్వారా ఇంటర్నేషనల్ లా స్కూల్ ఏర్పాటు చేసే విషయాన్ని ముందుకు తీసుకెళ్లాలని చంద్రబాబు అధికారులకు సూచించారు. ఈ మేరకు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. సెప్టెంబర్ 23న సచివాలయంలో న్యాయశాఖపై సీఎం చంద్రబాబు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో పలు కీలక అంశాలపై అధికారులతో ఆయన చర్చించారు.అలాగే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు కేంద్రానికి ప్రతిపాదన పంపుతామన్నారు. ఇందుకోసం త్వరలోనే మంత్రివర్గ సమావేశంలో తీర్మానం ప్రవేశపెడతామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. అలాగే జూనియర్ లాయర్లు వృత్తిలో నిలదొక్కుకునేందుకు వారికి నెలకు రూ.10 వేల చొప్పున గౌరవ వేతనం ఇచ్చే ప్రక్రియను కూడా ప్రారంభించాలని అధికారులకు సూచించారు. జూనియర్ లాయర్ల గౌరవ భృతికి సంబంధించిన విషయాన్ని కూడా ఎన్నికల మేనిఫెస్టోలో బాబు పేర్కొన్న సంగతి తెలిసిందే. వీటన్నింటితోపాటు జూనియర్ లాయర్ల శిక్షణ కోసం అకాడమీ ఏర్పాటుకు సన్నాహాలు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.

డ్రైడే నిర్వహించిన కౌన్సిలర్ కంచె.రవి

టీ మీడియా, సెప్టెంబర్ 24, వనపర్తి బ్యూరో :

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని వ్యాధులకు దూరంగా ఉండాలి అని 6వ వార్డులోని పీర్లగుట్ట తిరుమలకాలని, మెట్టుపల్లి ప్రజలకు కంచె.రవి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విరివిగా వర్షాలు కురుస్తుండడంతో దోమలు వ్యాప్తి చెంది డెంగ్యూ,సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది అని కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గౌనికాడి.యాదయ్య,వార్డ్ ఆఫీసర్ శ్రీనివాసులు, అంగన్వాడీ టీచర్లు,ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

హైకోర్టులో సిద్ధరామయ్యకు ఎదురుదెబ్బ

టి మీడియా,సెప్టెంబర్ 24,బెంగళూరు : ముడా కేసులో కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు మంగళవారం హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. మైసూర్ అర్బన్ డెవలప్‌మెంట్ (ముడా)లో సిద్ధరామయ్య తన భార్యకు స్థలాలు కేటాయించడంలో అక్రమాలకు పాల్పడ్డాడని ఆరోపణలు వచ్చాయి. సిఎంపై వచ్చిన ఆరోపణలపై విచారణ జరిపేందుకు గవర్నర్ తావర్‌చంద్ గెహ్లోట్ ఇచ్చిన ఆమోదాన్ని సిద్ధరామయ్య సవాల్ చేస్తూ పిటిషన్ దాఖలు చేశారు. సిద్ధరామయ్య వేసిన పిటిషన్‌ను మంగళవారం కర్ణాటక హైకోర్టు కొట్టివేసింది. జస్టిస్ ఎం నాగప్రసన్న నేతృత్వంలోని బెంచ్ ఈమేరకు మంగళవారం తీర్పును ఇచ్చింది.కాగా, అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17ఎ కింద తనపై దర్యాప్తునకు అనుమతిస్తూ.. భారతీయ నాగరిక్ సురాఖా సంహిత 2023లోని సెక్షన్ 218 ప్రకారం ప్రాసిక్యూషన్‌ను అనుమతిస్తూ గవర్నర్ మంజూరు చేసిన అనుమతిని సిద్ధరామయ్య తన పిటిషన్‌లో ప్రశ్నించారు.

ముడా కేసులో బెంగళూరుకు చెందిన ప్రదీప్ కుమార్ ఎస్‌పి, టిజె అబ్రహం, మైసూరుకు చెందిన స్నేహమయి కృష్ణ అనే సామాజిక కార్యకర్తలు దాఖలు చేసిన దరఖాస్తులపై ఆ రాష్ట్ర గవర్నర్ తావర్‌చంద్ గెహ్లోటల్ ఆ రాష్ట్ర సిఎం సిద్ధరామయ్యని విచారించేందుకు ఆగస్టు 17న అనుమతిని మంజూరు చేశారు. గవర్నర్ అనుమతుల జోక్యాన్ని సవాల్ చేస్తూ సిద్ధరామయ్య పిటిషన్ దాఖలు చేశారు.

రోడ్డు ప్రమాదంలో ఇరువురు మృతి

టి మీడియా,సెప్టెంబర్ 24,కోనసీమ : మండలంలోని జొన్నాడ 216(ఏ) జాతీయ రహదారిపై మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. ఈ ప్రమాదంపై ఎస్ఐ ఎం.అశోక్ తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని చొప్పెల్లకి చెందిన వానపల్లి రాజేష్(30), కడియం మండలంలోని దుళ్లకి చెందిన వేగిరాజు సీతారామరాజు(36) కలసి ద్విచక్ర వాహనంపై రావులపాలెం వెళ్లి, తమ స్వగ్రామాలు చేరుకునే తరుణంలో జొన్నాడ ఏటి గట్టు సమీపానికి వస్తున్నారు. ఈ క్రమంలో వారికి ముందుగా వెళుతున్న మత్స్యకారుల బొలెరో వాహనం కపిలేశ్వరపురం వైపునకు వెళ్లేందుకు మలుపు తిరుతుండగా ద్విచక్ర వాహనదారులు వెనుక నుండి బలంగా ఢీకొనడంతో వారు ఇరువురు అక్కడికక్కడే మృతి చెందారన్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మండపేట ఏరియా ఆసుపత్రికి తరలించి, కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ తెలిపారు

తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై సిట్ ఏర్పాటు

-చీఫ్‌గా సర్వశ్రేష్ఠ త్రిపాఠి నియామకం

టి మీడియా,సెప్టెంబర్ 24,అమరావతి : దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన తిరుమల లడ్డూకల్తీ వ్యవహారాన్ని తేల్చేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన సమీక్షా సమావేశంలో హోంమంత్రి అనిత, డీజీపీ ద్వారకా తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో విచారణకు సిట్‌ను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సిట్ చీఫ్‌గా గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠిని నియమించింది.సిట్‌లో విశాఖ రేంజ్ డీఐజీ గోపినాథ్ జెట్టి, కడప ఎస్పీ హర్షవర్ధన్ రాజుతో పాటు మరికొందరు డీఎస్పీలు. సీఐలు, ఎస్ఐలు సిట్‌లో సభ్యులుగా ఉన్నారు.తిరుమల లడ్డూలో ఉపయోగించే నెయ్యిని జంతువుల కొవ్వుతో తయారు చేశారని చంద్రబాబు వారం రోజుల క్రితం వెల్లడించడంతో ఆ అంశంపై దుమారం చెలరేగుతూనే ఉంది. తెలుగు రాష్ట్రాలకు చెందిన రాజకీయ పార్టీలు, ధార్మిక సంఘాల ప్రతినిధులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మంత్రులు కల్తీనూనే వ్యవహారాన్ని తీవ్రంగా ఖండించారు. ఏపీ ప్రభుత్వం ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణనలోకి తీసుకుంది. కల్తీకి పాల్పడిన వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని వెల్లడించింది. ఇందులో భాగంగా సిట్ ఏర్పాటు చేసి నిజనిజాలు వెలికి తీసేందుకు ఐజీ స్థాయి అధికారిని చీఫ్‌గా నియమించింది.

ప్రభుత్వ వైద్యశాలను తనిఖీ చేసినసబ్ కలెక్టర్

- బి.సహదిత్ వెంకట త్రివినాగ్

టీ మీడియా, సెప్టెంబర్ 24, పెద్ద దోర్నాల :

పెద్ద దోర్నాల ప్రభుత్వ వైద్యశాలను తనిఖీ చేసి పరిసరాలను పరిశీలించిన మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట త్రివినాగ్ ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారియా పెద్ద దోర్నాల మండల పరిధిలో ఇటీవల జన్మన్ కార్యక్రమంలో భాగంగా పెద్దదోర్నాల ప్రభుత్వ వైద్యశాలను సందర్శించారువైద్యశాల మౌలిక సదుపాయాల కొరత నిమిత్తం మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాద్ ఆదేశించారు, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయా ఆదేశాల మేరకు మార్కాపురం సబ్ కలెక్టర్ పెద్ద దోర్నాల ప్రభుత్వ వైద్యశాలనుతనిఖీ చేశారు, ప్రభుత్వ వైద్యశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.ప్రభుత్వ వైద్యశాల సూపర్డెంట్ నాగ మహేశ్వరిని వివరాలు అడిగి తెలుసుకున్నారు, ఈ క్రమంలో ప్రభుత్వ వైద్యశాల పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించిన సబ్ కలెక్టర్ ఆసుపత్రి పరిసరాలు అశుభ్రంగా ఉన్నాయని పెద్ద దోర్నాల ఎంపీడీవో ఎం.నాసర్ రెడ్డిని పిలిపించి వైద్యశాల పరిసరాలను శుభ్రపరచి శానిటైజేషన్ చేయించి, పరిసరాలలో బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని సూచించారు, అనంతరం వైద్యశాల ఎస్ ఎన్ సి యు, చిన్నపిల్లల విభాగము, జనరల్ వార్డ్, ఎక్స్రే రూము, పరిశీలించారు, వైద్యశాల సూపర్డెంట్ నాగమహేశ్వరి ఎక్స్రే రూము త్వరలో ఏర్పాటు చేయడానికి వీలుగా రూమునుఅన్ని విధాలుగా ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు, ప్రభుత్వ వైద్యశాలలో నీటి కొరత ఉన్నట్లు సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్లడంతో మరమ్మతులకు గురైన బోరును మరమ్మతులు చేయించి మంచినీటి కొరత లేకుండా చూడాలని ఎంపీడీవో ఎం.నాసరెడ్డిని ఆదేశించారు, అదేవిధంగా ఆసుపత్రి ముందు భాగంలో రోడ్డుపై వైద్యశాలకు అడ్డుగా ఉన్న ఆక్రమణలపై విచారణ జరుపుతున్నామన్నారు, ఆస్పత్రి చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి తగిన నివేదిక పంపాల్సిందిగా వైద్యశాల సూపర్డెంట్. నాగమహేశ్వరిని ఆదేశించారు, ఈ కార్యక్రమంలో మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్ పెద్ద దోర్నాల ఎంపీడీవో ఎం. నాసర్ రెడ్డి, ప్రభుత్వ వైద్యశాల సూపర్డెంట్. నాగమహేశ్వరి, ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గోదావరి ఘాటు వద్ద పారిశుద్ధ్య కార్యక్రమం

టీ మీడియా, సెప్టెంబర్ 24, గోదావరిఖని ప్రతినిధి:

స్వచ్ఛతా హీ సేవా %-% 2024 లో భాగంగా రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం గోదావరి పుష్కర ఘాట్ వద్ద ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు , ఎన్ ఎస్ ఎస్ , ఎన్ సి సి క్యాండేట్లు స్వచ్ఛందంగా పాల్గొని నదీ తీరాన్ని శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జై కిషన్ ఓజా , రామగుండం నగర పాలక సంస్థ సెక్రెటరీ రాజు , హెల్త్ అసిస్టెంట్ సునీల్ రాథోడ్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

టూరిజం డైరెక్టర్ గా గౌతమ్ రాజు నియామకం

టీ మీడియా, సెప్టెంబర్ 24, పెద్దదోర్నాల :త్రిపురాంతకం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజులు గడిచాయి.పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారికి తగిన గుర్తింపు నిస్తూ నామినేటెడ్ పదవులను కట్టబెడతామంటూ నేతలు కొన్ని రోజుల నుండి ప్రకటిస్తూ వచ్చారు.అందులో భాగంగానే ఎర్రగొండపాలెం నియోజక వర్గానికి చెందిన జనసేన పార్టీ ఇంచార్జి పాకనాటి గౌతమ్ రాజును " ఏపీ టూరిజం డైరెక్టర్" పదవి వరించింది.దీనితో నియోజక వర్గంలోని జనసేన పార్టీకి చెందిన ద్వితీయ శ్రేణి నాయకులు,కార్యకర్తలు గౌతమ్ రాజుకు అభినందనలు తెలుపుతూ వారు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

సర్దుబాటు టీచర్ల బదిలీ ప్రక్రియ షురూ?

-నాలుగు వేలమంది కి స్థానచలనం

టి మీడియా,సెప్టెంబర్ 24,హైదరాబాద్ బ్యూరో :

పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయుల తాత్కాలి కంగా సర్దుబాటులో భాగం గా నాలుగు వేల మంది టీచర్లకు స్థానచలనం జరిగే అవకాశం కనిపిస్తోంది. ఈ విషయమై ఇప్పటికే కసరత్తు ప్రారంభించిన విద్యాశాఖ అధికారులు... వారంలోగా ప్రక్రియ పూర్తి చేయాలని భావిస్తున్నారు. సర్దుబాటులో భాగంగా బదిలీ అయ్యే ఉపాధ్యా యులు దసరా సెలవుల అనంతరం కొత్త పోస్టింగ్‌ల్లో చేరేలా కార్యాచరణ అమలు చేయాలని విద్యాశాఖ నిర్ణయించింది.

విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యా యులను సర్దుబాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో పాఠశాల విద్యా శాఖ అధికారులు ఇప్పటికే ఉత్తర్వులను జారీ చేశారు. దీని ప్రకారం తక్కువ సంఖ్యలో విద్యార్థులు ఉన్న స్కూళ్ల నుంచి ఎక్కువ మంది విద్యార్థులున్న పాఠశాలలకు ఉపాధ్యా యులను సర్దుబాటు చేయనున్నారు.జిల్లా యూనిట్‌గా చేపడుతున్న ప్రక్రియను ఆయా జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో 28వ తేదీలోగా పూర్తి చేయాల్సి ఉంది. ఏయే స్కూళ్లల్లో ఎంత మంది ఉపాధ్యా యులు పనిచేయాలనే విషయంపై ఇప్పటికే మార్గదర్శకాలను ఖరారు చేశారు. దీని ప్రకారం... ప్రైమరీ స్కూళ్లల్లో 1-10 మంది విద్యార్థులుండే స్కూళ్లల్లో ఒక టీచర్, 11-60 మంది ఉంటే ఇద్దరు, 90 మంది ఉంటే ముగ్గురు టీచర్లు, 120 మంది విద్యార్థులుండే స్కూళ్లల్లో నలుగురు టీచర్లు, 150 మంది ఉంటే ఐదుగురు, 200 మంది విద్యార్థులుంటే.. ఆరుగురు ఉండాలి. అప్పర్ ప్రైమరీ, హైస్కూళ్లల్లో అయితే...

విద్యార్థుల సంఖ్యతో పాటు సబ్జెక్టుల వారీగా టీచర్లు ఉండాలి. ఇలా విద్యార్థుల సంఖ్య అధారంగా ఆయా స్కూళ్లల్లో ఎంత మంది ఉపాధ్యాయులు పని చేయాలనే విషయాన్ని ఖరారు చేశారు. ఈ మేరకు ఏదైనా పాఠశాలలో విద్యార్థుల నిష్పత్తి ప్రకారం ఉండాల్సిన సంఖ్య కన్నా ఎక్కువ మంది టీచర్లు ఉంటే.. వారిని ఇతర ప్రాంతాలకు బదిలీ చేయనున్నారు. వీలైనంత వరకు సమీపం లోని స్కూళ్లకు టీచర్లను బదిలీ చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. అలా సాధ్యం కాకపోతే.... అదే మండలంలోని ఇతర స్కూళ్లకు బదిలీ చేస్తారు. ఒక వేళ ఒకే మండలంలో సర్దుబాటు చేయలేని పరిస్థితి ఎదురైతే... పక్క మండలంలో సర్దుబాటు చేయనున్నారు. సర్దుబాటులో స్కూలు మారాల్సి వచ్చే ఉపాధ్యాయుల నుంచి ఆప్షన్లను తీసుకోవాలని నిర్ణయించారు. ఇతర పాఠశాలలకు వెళ్లడానికి సమ్మతించే టీచర్లను మొదటి దశలో సర్దుబాటు చేయనున్నారు. ఆ తర్వాత కూడా టీచర్లను సర్దుబాటు చేయాల్సిన పరిస్థితి ఉన్న స్కూళ్లల్లో సీనియారిటీ ప్రకారం ఉపాధ్యాయులను ఇతర స్కూళ్లకు మార్చాలని భావిస్తున్నారు. ఏయే స్కూళ్లల్లో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు ? అక్కడ ఎంత మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారనే సమాచారాన్ని ఇప్పటికే సేకరించారు. దీని ప్రకారం ఏయే స్కూళ్ల నుంచి ఎంత మంది టీచర్లను ఇతర పాఠశాలలకు పంపించాలనే విషయంపై జాబితాను రూపొందిస్తున్నారు.

మంజీరా ఉధృతి..

-ఏడుపాయల వనదుర్గ ఆలయం మూసివేత

టి మీడియా,సెప్టెంబర్ 24,మెదక్: ఏడుపాయల వనదుర్గ ఆలయం మరోసారి మూతపడింది. మంజీరా నది ఉధృతంగా ప్రవహిస్తుండటంతో అధికారులు ఆలయాన్ని మూసివేశారు. సింగూరు ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేయడంతో భారీగా వరద పోటెత్తింది. వరద ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉండటంతో అమ్మవారి దర్శనాలను నిలిపివేశారు. దీంతో రాజగోపురంలో అమ్మవారి ఉత్సవ విగ్రహానికి పూజలు కొనసాగుతున్నాయి. భారీ వర్షాలతో ఈ నెలలో ఏడు పాయల ఆలయం మూతపడటం ఇది మూడో సారి.ఈ నెలారంభంలో మెదక్ జిల్లాతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు దంచికొట్టాయి. దీంతో సింగూరు ప్రాజెక్టుకు వరద పోటెత్తింది. ప్రాజెక్టు గేట్లు ఎత్తివేయడంతో ఆలయం నీటమునిగింది. దీంతో ఎనిమిది రోజులపాటు అధికారులు ఆలయాన్ని మూసివేశిన విషయం తెలిసిందే.

మొదటి పేజీ తరువాయి.....

9న సింగరేణి కార్మికులకు లాభాల బోనస్ చెల్లింపు

జరిగేలా చూడాలని స్పష్టం చేశారు.

ఈ నెల జీతంతో పండుగ అడ్వాన్సు- ఒక్కొక్కరికి రూ.25 వేలు

లాభాల వాటా బోనస్ తో పాటు సింగరేణి సంస్థ ఎప్పటి లాగానే ఈ ఏడాది కూడా దసరా పండుగ అడ్వాన్స్ ను సింగరేణి ఉద్యోగులకు చెల్లించాలని సీఎండీ ఆదేశించారు. ఒక్కొక్కరికి 25 వేల రూపాయల పండుగ అడ్వాన్స్ ను చెల్లించనున్నారు. దీని కోసం సంస్థ 95 కోట్ల రూపాయలను కేటాయించినట్లు తెలిపారు. సెప్టెంబరు నెల జీతాలతోపాటే ఈ పండుగ అడ్వాన్స్ సొమ్మును కూడా ఉద్యోగుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. లాభాల వాటా బోనస్ మరియు పండుగ అడ్వాన్సులు కలిపి దాదాపు 900 కోట్ల రూపాయలను సింగరేణి ఉద్యోగులకు చెల్లించనున్న నేపథ్యం లో సింగరేణి సిబ్బంది వ్యవహారాలు, ఆర్థిక విభాగాలు తగు ఏర్పాట్లు చేయాలని సీఎండీ ఆదేశాలు జారీ చేశారు.

ప్రైవేట్ పాఠశాలలో దారుణం

చిన్నారిని రూమ్‌లో బంధించి..

టీ మీడియా, సెప్టెంబర్ 24, కామారెడ్డి :

కామారెడ్డిలోని జీవదాన్ పాఠశాలలో దారుణం వెలుగు చూసింది. సభ్య సమాజం తలదించుకునేలా.. అభం, శుభం తెలియని ఆరేండ్ల విద్యార్థినిపై పీఈటీ వేధింపులకు పాల్పడ్డాడు. తనను రూమ్‌లో బంధించి పీఈటీ టీచర్ నాగరాజు అసభ్యంగా ప్రవర్తించాడని.. చిన్నారి తల్లిదండ్రులకు ఫిర్యాదు చేసింది. దీంతో తల్లిదండ్రులతోపాటు స్థానికులు స్కూల్‌కు చేరుకుని యాజమాన్యాన్ని నిలదీశారు. ఈ క్రమంలో పాఠశాల యాజమాన్యం, స్థానికుల మధ్య వాదన జరిగింది.. అనంతరం ఒక్కసారిగా స్కూల్‌లో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది.దీంతో పోలీసులు నచ్చజెప్పేందుకు ప్రయత్నించారు.. ఈ క్రమంలో పోలీసులకు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఆందోళనకారుల మధ్య ఘర్షణ ఏర్పడింది.. ఆందోళనకారుల రాళ్ల దాడిలో పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి, ఎస్సై రాజ రామ్ గాయపడ్డారు. ఆందోళనకారులను తరిమి కొట్టేందుకు పోలీసులు లాఠీ చార్జ్ చేయాల్సి వచ్చింది. ఘర్షణలో పలువురికి గాయాలయ్యాయి. నిందితుడు నాగరాజును అరెస్ట్ చేసి.. పోక్సో కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ సింధు శర్మ ప్రకటించారు. పాఠశాలలో జరిగిన ఘటన పై విచారణ చేపడుతున్నామని.. ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉందని ఎస్పీ సింధు శర్మ తెలిపారు.

మహిళా కమిషన్ ఛైర్మన్

-గజ్జెల లక్ష్మికి ఉద్వాసన

టి మీడియా,సెప్టెంబర్ 24అమరావతి : ఏపీ మహిళా కమిషన్ ఛైర్మన్ గజ్జెల లక్ష్మికి కూటమి ప్రభుత్వం ఉద్వాసన పలికింది. ఆమె పదవి కాలం ఆగస్టులోనే ముగియడంతో వెంటనే తొలగించాలని ఏపీ సర్కార్ ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు మంగళవారం సంబంధిత శాఖకు ఆదేశాలు ఇస్తూ నిన్ననే ప్రభుత్వం నోటీసులు ఇవ్వడంతో ఛైర్మన్ పదవికి రాజీనామా చేస్తున్నట్టు మంగళవారం గజ్జెల లక్ష్మి ప్రకటించారు.2026 మార్చి 15 వరరకు ఆమె పదవీకాలం ఉన్నా అర్ధాంతరంగా తొలగించడాన్ని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. పదవి నుంచి తొలగించడంపై న్యాయ పోరాటంచేస్తానని ఆమె వెల్లడించారు. వాసిరెడ్డి పద్మ రాజీనామాతో ఖాళీ అయిన స్థానంలో ఈ ఏడాది మార్చిలో గజ్జెల వెంకట లక్ష్మిని అప్పటి వైసీపీ ప్రభుత్వం సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి(ఆమెను ఎన్నికలకు రెండు నెలల ముందు ఏపీ మహిళా కమిషన్ ఛైర్మన్‌గా నియమించారు.మరోవైపు ముంబై నటి కాదంబరి జత్వాని వ్యవహారంలో గజ్జెల లక్ష్మి ఇటీవల చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. ఆమె ముంబైకి చెందిన వ్యక్తి కావటంతో మహారాష్ట్ర మహిళా కమిషన్‌ను ఆశ్రయించాలంటూ చేసిన వ్యాఖ్యలపై విమర్శలు వెల్లువెత్తాయి. టీడీపీ నేతలు కూడా ఈ వ్యాఖ్యలపై మండిపడ్డారు.

Spot Speed NEWS
T MEDIA
న్యూస్ ఏజెన్సీ & మీడియా కన్సల్టెన్సీ
రి.నెం. 100/2020
APGVB రోడ్, మామిళ్ళగూడెం, ఖమ్మం. సెల్ : 8919710365
మా సేవలు : ఉపన్యాసాలకు పాయింట్లు,
ప్రెస్ నోట్స్, ప్రత్యేక సంచికలు, యాడ్ డిజైన్స్, పేజ్ మేకింగ్
Please Subscribe : tmedia.net.in